విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల మంజుల

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సుందరయ్యనగర్ విద్యార్థులు

కాశీబుగ్గ, అక్టోబర్ 13 : గ్రేటర్ వరంగల్‌లోని 14వ డివిజన్ జడ్పీహెచ్ పాఠశాల సుందరయ్యనగర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8న జిల్లాస్థాయిలో ప్రతిభను చూపి ఐదుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 15,16వ తేదీలో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలో ఐదుగురు బాలికలు పాల్గొననున్నట్లు తెలిపారు. అలాగే 17వ తేదీన మెదక్ జిల్లా తుప్రాన్‌లో నిర్వహించే సీనియర్ బాలుర రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల మంజుల, పీఈటీ అశోక్‌బాబు గౌడ్, ఉపాధ్యాయుల బృందం వారిని అభినందించారు.

ఉద్యోగ విరమణ పొందిన జవాన్‌కు ఘన స్వాగతం

జవాన్ యాకాంబరంను సన్మానిస్తున్న బాల్య మిత్రులు

రాయపర్తి, అక్టోబర్ 13: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మామిడాల యాకాంబరం సుదీర్ఘ కాలంగా భారత సైన్యం(ఆర్మీ)లో జవాన్ (సోల్జర్ ఇంన్ఫెంట్రీ)గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. భారత జవాన్‌గా సుదీర్ఘ కాలం పాటు భారతదేశానికి సేవలందించి, స్వగ్రామానికి తిరిగి వస్తున్న యాకాంబరానికి గ్రామస్తులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. యాకాంబరంతో పాటు గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న మిత్రులంతా కలిసి వచ్చి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాకాంబరం బాల్య స్నేహితులు కిరణ్‌కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, రాజేందర్, వెంకన్న, ఎల్లయ్య, సునీల్‌కుమార్, కోటేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సఫరాకు అంతరాయం

దామెర, అక్టోబర్ 13 : మండల పరిధిలోని ఊరుగొండ, దామెర విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ శుక్రవారం తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ పరికరాల మరమ్మతులు జరుగనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చర్లపల్లి వాసికి డాక్టరేట్

చల్లా రాజు

నడికూడ, అక్టోబర్ 13 : మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన చల్లా సమ్మిరెడ్డి కుమారుడు చల్లా రాజుకి ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ వారు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసినందుకు గాను అక్టోబర్ 11న డాక్టరేట్ అందించారు. ప్రొఫెసర్ స్మితా సాంబ్రాని పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ వర్క్‌స్ట్రెస్ ఆన్ ఎఫెక్టివ్ జాబ్ రిలేటెడ్ పర్‌ఫామెన్స్ ఫాక్టర్స్ ఆఫ్ పోలీస్ పర్సొనెల్' అనే అంశం మీద చేసిన పరిశోధనపై రాసిన సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ వచ్చినట్లు ఆయన తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి ముసుగుపై రాస్తారోకో

గీసుగొండ, అక్టోబర్ 13: గ్రేటర్ వరంగల్ ధర్మారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ సిబ్బంది ముసుగు వేయడంతో ధర్మారం గ్రామానికి ఈప్రం శ్రీనివాస్ మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి అంబేద్కర్ విగ్రహానికి ఎన్నికల కోడ్‌తో సంబంధం లేదని ముసుగు తీసి వేయాలని కోరాడు. అధికారులు స్పందించకపోవడంతో గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ధర్మారం వద్ద రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న గీసుగొండ ఎస్సై వెంకన్న సంఘటనా స్థలానికి వెళ్లి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. అధికారులు స్పందించి విగ్రహానికి ముసుగు తీసివేయడంతో ధర్నా విరమించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సంతోష్ కుమార్, నరేందర్, ప్రవీణ్, రాజు, రామ్‌కుమార్, ప్రమోద్, భాస్కర్, ప్రవీణ్, భరత్వాజ్,సాయి, సాయి కుమార్, ఉదయ్‌కుమార్, కార్తీక్, అశోక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి

14వ డివిజన్ అధ్యక్షుడు నర్సింహ

కాశీబుగ్గ : ఎస్ఆర్‌నగర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మల్లయ్య

కాశీబుగ్గ, అక్టోబర్ 13 : సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంతో పాటు గ్రేటర్ వరంగల్‌లోని విలీన గ్రామాలు అభివృద్ధి చెందాయని 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నర్సింహ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను మెజార్టీతో గెలిపించాలని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్ఆర్‌నగర్ అధ్యక్షుడు పీ మల్లయ్య అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ముడుసు నర్సింహా మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరి రాజశేఖర్, మచ్చర్ల స్టాలిన్, కేతిరి సమ్మక్క, ప్రభాకర్, సతీశ్, రామగిరి మీనయ్య, వెంకన్న, రవి, వనమాల, రజిత సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో..

నగరంలోని 14వ డివిజన్ బాలాజీనగర్‌లో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పీ సుభాష్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి బీఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. దివ్యాంగులకు, వృద్ధులకు పింఛన్, కల్యాణలక్ష్మి, రైతు బంధు, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం, గృహలక్ష్మి పథకాలు అమలు చేశారని వివరించారు. ఇంటింటా తిరిగి లబ్ధిదారులను కలిసి సంక్షేమ పథకాలు అందిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పత్రి రాజపోషాలు, గంధం గోవిందు, తూర్పాటి సంపత్, పస్తం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : బాలాజీనగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న సుభాష్

హసన్‌పర్తి : అర్వపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధి చేసిన నాయకుడినే ఎన్నుకోవాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రజినీకుమార్

హసన్‌పర్తి: అభివృద్ధి చేసిన నాయకుడినే ఎన్నుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీ రజినీకుమార్ సూచించారు. మండలంలోని కొత్తపెల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపల్లిలో అరూరి రమేశ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఎలక్షన్‌లో ఇచ్చినమాట కోసం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించిన ఎమ్మెల్యేను మళ్లీ ఆశీర్వదించి, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సునీత, ఫాక్స్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, యూత్ మండలాధ్యక్షుడు మేక భగవాన్‌రెడ్డి, సర్పంచ్‌లు తగరం జెన్నయ్య, శ్రీలతారామరాజు, శాంతిభగత్, మండల కోఆప్షన్ ఎస్కేలాల్, తగరం చిరంజీవి, ఉప సర్పంచ్ శివకుమార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, రతన్, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఖుర్షీద్

మడికొండ, అక్టోబర్ 13 : పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో చదివితే 10/10 జీపీఏ సాధించవచ్చని ప్రిన్సిపాల్ ఖుర్షీద్ సూచించారు. మడికొండలోని బాలుర గురుకులంలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో 'ఇంపాక్ట్ ' సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటేనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తారన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ఉన్నత చదువుకు పదోతరగతి తొలిమెట్టన్నారు. సెల్ ఫోన్ అవసరం మేరకు మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, స్టాఫ్ సెక్రటరీ బీ యాదగిరి, ఉపాధ్యాయులు భాస్కర్ రాజ్, సదానందం, అనిత, రంజిత్ భాను, పర్వీన్, పీడీ రమేశ్, పీఈటీ నిరంజన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు రాజు, రమేశ్, బీ సురేశ్ కుమార్, సారయ్య, రాజేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో బొడ్డెమ్మ పండుగ వేడుకలు

ఆత్మకూరు, అక్టోబర్ 13 : మండల కేంద్రంలో శుక్రవారం బొడ్డెమ్మ వేడుకలు చివరి రోజు మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5న, బొడ్డెమ్మను తయారు చేసుకుని 13వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు మహిళలు ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలందరూ ఐకమత్యంగా బొడ్డెమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు. అనంతరం ఇప్పాల కుంట చెరువులో నిమజ్జనం చేశారు.

ఆత్మకూరులో బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

బాధిత కుటుంబానికి సాయం చేస్తున్న ఉపాధ్యాయులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దామెర, అక్టోబర్ 13 : మండలంలోని కోగిల్వాయి ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా విధులను నిర్వర్తించి గుండెపోటుతో మృతి చెందిన వీ వెంకటేశ్వర్లు కుటుంబానికి టీఎస్ పీఆర్టీయూ రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి రూ. లక్ష చెక్కును రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఉపాధ్యాయ వృత్తికి ఎంతో న్యాయం చేకూర్చిన వెంకటేశ్వర్లు మృతి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీ రమాదేవి, రాష్ట్ర నాయకులు ఇన్నారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్లా రాజిరెడ్డి, బీ శరత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.